



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 04 ఫిబ్రవరి 2026 పేజీలు 06


### గుర్తుల కేటాయింపు ప్రక్రియ

## పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక టీటీడీసీలో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి నామినేషన్ల ఉపసంహరణ, బి-ఫారాల పరిశీలన, గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ల ఉపసంహరణ సమయంలో అనుసరించాల్సిన విధానం, రాజకీయ పార్టీలు సమర్పించే బి-ఫారాల పరిశీలనలో తనిఖీ చేయాల్సిన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం వార్డుల వారీగా అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల నియమావళి మేరకు పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, నోడల్ అధికారి ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### ఆసుపత్రికి వచ్చే రోగులకు

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ కె. హరిత

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వివిధ వార్డులు, పలు విభాగాలను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులను వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్త నిల్వ గదిని పరిశీలించి వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై విచారించి వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారిలో సామాన్యులు, ఆదివాసి గిరిజనులు ఎక్కువగా ఉంటారని, వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. రోగుల ఆరోగ్య స్థితిగతులపై వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



### వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

### - సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ

### - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ అధికారి యువరాజ్ మార్మాట్ తెలిపారు.



మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలు (బాలికలు)లక్షెట్టిపేట,జన్నారం గిరిజన ఆశ్రమ పాఠశాలలు(బాలూరు) లను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య,వైద్యం,భోజనం,ఇతర సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. (మిగితా 2లో)

## అమ్మకానికి పెట్టిన భూమికి ఇతరులు అడ్డు తగులుతున్నారని రోడ్డుపై రాస్తారోకో

**జన్నారం, ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్ :**

కాయకష్టం చేసి కొనుగోలు చేసిన తమ సొంత భూమిని తమ అవసరాల రీత్యా అమ్మకానికి పెడితే ఎలాంటి సంబంధం లేని కామెర కవిత ఆమె కొడుకులు,కోడళ్ళు అడ్డు తగులుతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం జన్నారం మండల కేంద్రంలో గల రహదారిపై కుటుంబ సభ్యులు రాస్తారోకో చేశారు. జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల సుందరయ్య నగర్ కాలనీ కి చెందిన శనిగరపు మహేష్ అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆస్పత్రి లో చికిత్స కోసం ఇంట్లో డబ్బులు లేకపోవడంతో కొనుగోలు చేసిన భూమిని ఇతరులకు అమ్మకానికి పెడితే కామెర కవిత అడ్డు తగులుతూ అమ్మడానికి వీలు లేదంటూ,ఆ భూమిని తక్కువ ధరకు నాకే ఇవ్వాలని భయభ్రాంతులకు గురి చేస్తుందని,



దీంతో హైదరాబాద్ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న శనిగరపు మహేష్ కుమారుడు మణికంఠ, కూతురు సహస్ర, మహేష్ తమ్ముడైన శనిగరపు అరుణ్ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు రోడ్డెక్కి ధర్నాకు దిగారు. మా నాన్న మహేష్ ఆరోగ్యం క్షీణించిపోతుందని, మా నాన్నకు ఏమైనా జరిగితే కామెర కవిత, ఆమె కుమారులు, కోడళ్ళు బాధ్యులు అని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాస్తారోకో చేస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ గొల్లపల్లి అనూష సిబ్బందితో అక్కడికి వెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.

### మహిళలు, చిన్నపిల్లల రక్షణే పోలీస్

## శాఖ తొలి ప్రాధాన్యత

### ..... జిల్లా ఎస్పీ నితిక పంత్

**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్**




మహిళలు చిన్నపిల్లల రక్షణ పోలీస్ శాఖ తొలి ప్రాధాన్యత అని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. మహిళలు, యువతులు, బాలికలు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని అన్నారు. అలాగే మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీ టీమ్స్ ,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్,భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినీలు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల,పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,పై భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో షీ టీమ్స్ ద్వారా 83 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్లు 24 అవేర్నెస్ కార్యక్రమాలను ద్వారా విద్యార్థి విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఎవరైనా హింసకు గురైనట్లయితే వెంటనే షీ టీమ్స్ నెంబర్లు ఆసిఫాబాద్ డివిజన్ 8712670564,కాగజ్నగర్ డివిజన్ 8712670565 నెంబర్లకు డయల్ చేయాలని సూసించరు.

## పాఠశాల వంట గది నిర్మాణాన్ని అడ్డుకున్న అటవీశాఖ అధికారులు

**పెంచికల్ పేట్,సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని గుండాపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్మిస్తున్న వంటగది పనులను మంగళవారం అటవీశాఖ అధికారులు పిల్లర్ గుంతలను ముయించి అడ్డుకోవడం జరిగింది. అనుమతులు లేవని, ఉన్నత అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పాఠశాల లో కనీసం పిల్లలు చదువుకోవటం కోసం వంట గది నిర్మాణ పనులను అడ్డుకోవటం సరికాదని అన్నారు. అటవీ శాఖ అధికారులను నిలదీయగా వారి మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడం తో పోలీసులు జోక్యం చేకూకోవలసిన పరిస్థితి ఏర్పడ్డదాన్ని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు వంటగది నిర్మాణ పనులను జరిగేలా చూడాలని గ్రామస్తులు కోరారు.

సూర్య www.suryaa.com
బుధవారం 04 ఫిబ్రవరి 2026

# అతివలకు అండగా షీ టీం

## - మహిళలు, యువతులు, చిన్నారుల భద్రతకై రక్షణకై షీ టీం - పోలీస్ అక్క ద్వారా 5 బాల్య వివాహాలు నిలిపివేత. - షీ టీం, పోలీస్ అక్క ద్వారా కళాశాలలో, పాఠశాలలలో, గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు - ఈ నెలలో 3 ఎఫ్ ఐ ఆర్, 09 పెట్టి కేసులు నమోదు. - మహిళలకు షీ టీం సహాయార్థం 8712659953 కి సంప్రదించాలి - ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

మహిళలకు భద్రతగా రక్షణగా ఆదిలాబాద్ షీ టీం అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ షీ టీం బృందం, పోలీస్ అక్క విస్తృతంగా జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన మరియు కళాశాలలో, పాఠశాలలో ప్రతి ఒక్క విద్య సంస్థల నందు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ద్వారా విద్యార్థుల ద్వారా విశేష స్పందనను అందుకుంటుంది. మహిళలకు అండగా, రక్షణగా, ధైర్యంగా ఆదిలాబాద్ షీ టీం బృందం విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. నెల రోజులలో ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందానికి 47 కాల్ రాగా అందులో 27 కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నెల రోజులలో 3 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేసినట్లు, అదేవిదంగా పోలీస్ అక్క ద్వారా 3 ఈ పెట్టి కేసులతో, వేధింపులను అరికట్టే దిశగా కృషి చేయడం జరుగుతుంది. నెల రోజులను 45 గ్రామాలను సందర్శించి 56 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. నెల రోజులలో ఆదిలాబాద్ షీ టీం బృందం హాట్స్పాట్లను తనిఖీ చేసి మహిళలను యువతులను వేధిస్తున్న 51 రెడ్ హ్యాండెడ్ గా వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. బాధితులు మహిళలు యువతులు ఎలాంటి సందర్భంలోనైనా బాల్యవివాహాలు జరుగుతున్న నిర్భయంగా ఆదిలాబాద్ షీ టీం బృందం 8712659953 నెంబర్ ద్వారా సంప్రదించవలసిందిగా తెలిపారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చు అన్నారు. షీ టీం బృందాలు జిల్లాలోని ప్రతి ఒక్క కళాశాల నందు పాఠశాలనందు సందర్శిస్తూ విద్యార్థినిలకు ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న నేరాలపై పూర్తి అవగాహన కల్పించారు, అదేవిధంగా సైబర్ క్రైమ్ ద్వారా మహిళలకు వేధింపులు, మహిళలు మోసపోతున్న తీరులను వివరిస్తూ చైతన్య పరచడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా షీ టీం బృందా సభ్యులకు అతివల మోసపోతున్న మరియు బాధింపబడుతున్న సందర్భాలలో ముఖ్యమైనది, పెళ్లికి మునుపు ప్రేమ పేరుతో కొందరు ప్రేమికులు ఫోటోలు వీడియోలు తమ సరదా కోసం తీస్తూ తదుపరి ప్రేమ విఫలమైన కారణంగా మహిళలకు బ్లాక్మెయిలింగ్ చేస్తూ, వేధింపులు చేస్తూ ఉండడం జరుగుతుందని వాటిపట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చెడు మార్గంలో పయనించకుండా, సక్రమంగా ఉండాలని సూచించారు. ఆదిలాబాద్ షీ టీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

## - సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్

మొదటి పేజీ తరువాయి...

విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు, మెనూ ప్రకారం భోజనం పంపిణీ, ఆహారం రుచి, మెనూ అమలు వివరాలు తెలుసుకొని, తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు వండిన ఆహారం రుచిని తెలుసుకొని, కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి, ఆరోగ్య కార్యకర్తలతో



లతో ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ పని తీరుపై ఆరా తీశారు. పల్స్ యాప్ పై ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని ప్రిన్సిపల్, సంక్షేమ అధికారి, కామాటీ, వంట పని వారు, పారిశుద్ధ్య, మల్టీపర్పస్ వర్కర్లకు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమీక్షా సమావేశం

**భీమిని,పిబ్రవరి 3 సూర్య మేజర్ న్యూస్:**

భీమిని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో. గంగా మోహన్ ఆద్వర్యంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించగా





సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు ,ఈజిఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు.ఈ సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన ఎస్ హెచ్ జి , భవనాలు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, స్కూల్ టాయిలెట్స్, కిచెన్ షెడ్ లు మరియు మిగిలిన అన్ని రకాల మెటీరియల్ పనులన్నీ మార్చి మొదటి వారం లోపల పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా గ్రామంలో నర్సరీలు సరిగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో పనిచేసే లేబర్ సంఖ్య కనీసం 50 కి పైగా పెంచాలని అధికారులు తెలిపారు ఈ కార్యక్ర మానికి డిఆర్డిఏ ( ఎ పి ఓ పెన్షన్స్) అన్నాజీ పాల్గొన్నారు..ఇంకా పెన్షన్లు సంబంధించి వివిధ సమస్యలపై సర్పంచులకు మరియు సిబ్బందికి అవగాహన కల్పించారు, ఈ సమావేశంలో ఎంపీడీవో బి. గంగా మోహన్ , ఎంపీ ఓ మహేష్ ,ఏపీవో సత్యప్రసాద్, ఏపీఎం బ్రహ్మయ్య, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల చిరునవ్వులకు అంకితమైన పుట్టినరోజు

**జైపూర్, ఫిబ్రవరి 3:సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలంలో ఒక యువకుడు తన జన్మదినాన్ని బడి పిల్లల చిరునవ్వులకు అంకితం చేశారు. టేకుమట్ల గ్రామానికి చెందిన గోనే వెంకటేష్



మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా అవసరాల సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ బల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ గోనె ప్రవీణ్ ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా యువత ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు

## పంపిణీ చేసిన తహసీల్దార్

**పెంచికల్ పేట్,ఫిబ్రవరి3, సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను తాసిల్దార్ తిరుపతి పంపిణీ చేశారు. 11 మంది



లబ్ధిదారులకు చెక్కులు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు భక్తు రాంచందర్,దుర్గం పోషన్న,ఆర్ ఐ రాజేశం, నాయకులు అన్నం గణపతి, బండి వెంకటచలం, గణపురం నాగేష్,పొట్టే మహేష్, జునగారి ప్రభాకర్, బండి ప్రభాకర్, బండి మహేష్, పల్లెం పురుషోత్తం,చప్పిడి ప్రకాష్,పొట్టే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం

**ఆసిఫాబాద్, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఉత్తర వాహిని పెద్దవాగు నది తీరాన గల 41 అడుగుల అభయాంజనేయ స్వామి భారీ విగ్రహ 15వ వార్షికోత్సవం భక్త ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వఝుల శిరీష్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మాడుగుల నారాయణమూర్తి, నిమ్మకంటి మహేష్ శర్మ, ఢిల్లీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి స్వస్తి పుణ్యాహ వాచనం ,నవగ్రహ స్థాపన పూజలు, స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మన్యుసూక్త హవనం జరిపి పూర్ణాహుతిని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు . మంగళహారతి, మంత్రపుష్పం, మహదాశీర్వచనం అనంతరం అన్నదానం చేపట్టారు . ఈ పూజల్లో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు భాజపా జిల్లా నాయకులు ఆరిగెల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలువేరు వెంకన్న, చిన్న మల్లేష్, మాజీ ఎంపీపీ బొమ్మెన బాలేశ్వర్ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాపర్తి రవికుమార్, సీఐ బాలాజీ వరప్రసాద్, ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి గుండా వెంకన్న, కోశాధికారి పిన్న వివేక్ కమిటీ ప్రముఖులు ఎకరాల శ్రీనివాస్ , వనం మధు డాక్టర్ రమేష్, సాయిని లక్ష్మణమూర్తి, రాజశేఖర్, గడ్డలు వెంకన్న , సుధాకర్, రాధాకృష్ణ చారి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు చెల్లించుకున్నారు.



# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**పెంచికల్ పేట్,ఫిబ్రవరి3, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలం ఎల్లూరు గ్రామ పంచాయతీలోని ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనిని కల్పించాలని సర్పంచ్చప్పిడే రవీందర్ అన్నారు. ఈజీఎస్ సిబ్బందితో కలిసి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. ఉపాధి పనులతో వలస కూలి నియంత్రణ జరుగుతుందని, రైతులకు అవసరమయ్యే పనులు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఫీల్డ్అసిస్టెంట్ ప్రేమానంద్,ఉపసర్పంచ్ దుర్గం నారాయణ మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నుంచి మాజీ కౌన్సిలర్ దంపతులు పర్మిలత సురేష్ సస్పెండ్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఖానాపూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు మాజీ కౌన్సిలర్ పరిమి లత సురేష్ దంపతులను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దొనికెని దయానంద్ తెలిపారు. మంగళవారం ఖానాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఇతర పార్టీ బీఫామ్ పై పరిమి సురేష్ ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నందున డీసీసీ అధ్యక్షులు, స్థానిక



ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, వెంకటప్పయ్య, మాధవ్, శంకర్, బొడ్డు గంగన్న, గోవింద్, అర్జున్ తదితరులున్నారు.

## గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**కడెం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పెద్దూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల అన్ని సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘం నాయకులు సిహెచ్ రాజేష్ కుమార్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ను కలిసి వినతి పత్రం



అందజేశారు. ఇరిగేషన్ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ భూములుగా కన్వర్ట్ చేసి పట్టాలు ఇవ్వాలన్నారు.పీహెచ్సీగా ఉన్న ప్రభుత్వాసుపత్రిని సీహెచ్సీగా మార్చి వైద్య సదుపాయాలు పెంచాలని కోరారు. అదేవిధంగా కడెం ప్రాజెక్టుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రాజెక్టుకు నూతన రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ
# పకడ్బందీగా చేపట్టాలి
### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్:**
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని, నిర్దేశిత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసి నిబంధనల ప్రకారం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా వీడియోగ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులను సందర్శించి వంటశాల, ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. తదనంతరం కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు మంజూరైన భోజనశాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని రేగులగూడ గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలకు మంజూరైన అదనపు గదుల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## రాయిగూడ ఎంపీపీఎస్లో వసతుల కొరత
### - వంటగది వినియోగంలో లేక విద్యార్థుల ఇబ్బందులు
### - ఆదివాసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు మహేందర్


**సిరికొండ, ఫిబ్రవరి,3, సూర్య మేజర్ న్యూస్**
రాయిగూడ ఎంపీపీఎస్ పాఠశాలలో మౌలిక వసతుల పరిస్థితిని ఆదివాసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు మహేందర్ మంగళవారం



పరిశీలించారు. పాఠశాలలో వంటగది ఉన్నప్పటికీ అది వినియోగంలో లేకపోవడం, దీంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని ఇంటి వద్ద నుంచే వండి తెచ్చుకునే పరిస్థితి నెలకొనడం ఆయన తీవ్ర ఆందోళనకు గురిచేశాయి.ప్రభుత్వ నిర్లక్ష్యం, సంబంధిత అధికారుల స్పందన లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమైందని ఆయన విమర్శించారు. పాఠశాల మౌలిక వసతులు మూతపడే పరిస్థితికి చేరుతున్నాయంటే బాధ్యత వహించాల్సింది అధికారులేనన్నారు. వెంటనే వంటగదిని పునరుద్ధరించి విద్యార్థులకు తగిన సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పశువుల సంతను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని పాత ఎల్లపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పశువుల సంతను నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వారసంతను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు.అలాగే శ్రీ లక్ష్మీ నరసింహ ఉచిత త్రాగు నీరు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ పెద్ది రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్,వీరేశ్ ,విడిసి మెంబర్ గ్రామప రాజు, ధర్మరాజు, పాపయ్య, రాజేందర్, నవీన్, వెంకటి, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహ నిర్మాణపనులను
# పరిశీలించిన సర్పంచ్ రాజేష్

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**
తిర్యాణి మండల కేంద్రంలో సర్పంచ్ మడావి రాజేష్ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులని పరిశీలించారు లబ్ధిదారులు





ఇందిరమ్మ గృహాలను నాణ్యతతో కట్టుకోవాలని సూచించారు ఎవరైనా గుత్తేదారులు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపాలు పాటించనట్లయితే వారిని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు లబ్ధిదారులు గుత్తేదారులకు కాకుండా ప్రజలే సొంతంగా నిర్మించుకోవాలని అలా నిర్మించుకుంటే మనకు నచ్చిన నాణ్యతతో మనకి నచ్చినట్టు ఇల్లు కట్టుకోవచ్చని తెలిపారు కొంతమంది గుత్తే దారులు నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో ప్రజలు చాలా నష్టపోతున్నారని కొన్ని సందర్భాల్లో గృహప్రవేశం కాకా ముందే ఇండ్లుకూలి పోతున్నాయని గుత్తే దార్లు నాణ్యత లోపాలు పాటించక పోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకి ఎలాంటి ఇబ్బంది కలుగకుంటచూస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించే దిశగా ముందుకు వెళుతుందని నా వంతుగా ప్రజలకు ఎల్లవేళలా తోడుంటానని సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అందేలా చూస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి కారోబారి తిరుపతి పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# గ్రామీణ ఆరోగ్య సేవలో ఆశ వర్కర్ల పాత్ర కీలకం - డి ఎం హెచ్ ఓ అనిత

**జైపూర్ ఫిబ్రవరి 3 సూర్య మేజర్ న్యూస్**
ఆశా డే సందర్భంగా మంగళవారం జిల్లా వైద్యాధికారి ఎస్ అనిత జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే ఆశా వర్కర్ల సేవలు అత్యంత కీలకమని అన్నారు .మాతా శిశు సంరక్షణ, టీకాల కార్యక్రమాలు, వ్యాధి నివారణ, ఇంటింటి ఫీవర్ సర్వే వివిధ అంశాలపై డాక్టర్ ముస్తఫా తో కలిసి ఆశా



వర్కర్లకు అవగాహన కల్పించారు. 100% గర్భిణీల నమోదు, టీకాలు ఇవ్వడం, మందుల నిలువలు, తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం కేజీబివి పాఠశాలను సందర్శించి, విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. రోజువారి దినచర్యలో యోగా, మెడిటేషన్, శారీరక వ్యాయామం పాటించి శరీరాన్ని దృఢంగా మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

# విద్యార్థులను వార్షిక పరీక్షలకు ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రేరణ- అవగాహన తరగతులు

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య





**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

10వ తరగతి చదువుతున్న విద్యార్థులను వార్షిక పరీక్షలకు ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఎ. టి. డి. ఓ. సురేష్, టి.ఎన్.జి.ఓ.స



ప్రతినిధి గడియారం శ్రీహరి, మానసిక వైద్య నిపుణులు సునీల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ-అవగాహన తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఇష్టంతో చదివి, పట్టుదలతో సాధించి ఉన్నత స్థానాలలో నిలవాలని, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రేరణ-అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, విషయ నిపుణులైన ఉపాధ్యాయులు ఇచ్చే మెలకువలను పాటించి, అన్ని సబ్జెక్టులలో 100 శాతం మార్కులు సాధించాలని, వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణతతో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి ధర్మానంద్ గౌడ్, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఎం కప్ ..బహుమతుల ప్రధానం

**భీమిని,జనవరి30,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం సీఎం కప్ 2026 ఆటల పోటీల బహుమతి ప్రధానోత్సవం కార్యక్రం




నిర్వహించారు.ఆటల పోటిల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రంలో ఎంపీ డిఓ. గంగా మోహన్, పాటశాల ఉపాధ్యా యులు..కాంగ్రెస్ నాయకుడు సంగర్స్ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులతో ఎంపీడీఓ సమీక్ష సమావేశం

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆల్బర్ట్ పంచాయితీ కార్యదర్శులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,నూతనంగా మంజూరైన గ్రామ



పంచాయితీ భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆల్బర్ట్ ఆదేశించారు. నర్సరీలు, పాఠశాలల్లో నిర్మిస్తున్న కిచెన్ షెడ్లు, టాయిలెట్ల నిర్మాణాలు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులలో ఇలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో మండల పంచాయితీ అధికారి మహేందర్, ఏపిఓ సత్తిష్ తో పాటు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా

# విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్.**

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని, అన్ని ప్రభుత్వ బడుల్లో ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల వంద శాతం హాజరు ఉండాలని అన్నారు. తరచూ బడికి రాని పిల్లల ఇండ్లకు వెళ్లి, వారి పోషకులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశం నిర్వహిస్తూ, వారి పిల్లల ప్రతిభకు సంబంధించి వివరాలను వారితో పంచుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి బోర్డు పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ, చదువులో వెనకబడిన పిల్లలు







ముందుకు వెళ్లాలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఏ విద్యార్థి, ఏ సబ్జెక్టులో వెనకబడ్డారో తెలుసుకొని, వారి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని వివరించారు. పరీక్షల ఫలితాలు, హాజరు శాతం వివరాలు విద్యార్థుల ఫలితాలు, హాజరు శాతం తమకు అందజేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఎక్కువ మార్కులు వచ్చే ముఖ్యమైన పాఠాలు ఎక్కువగా చదివిపించాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పరీక్షలపై భయం, ఒత్తిడి దూరం చేస్తూ వారిని ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలి

### ... టిజిబి మేనేజర్ గోపి కిషోర్

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

బ్యాంకులో ఎకౌంటు ఉన్న ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గోపి కిషోర్ అన్నారు. మంగళవారం




తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఇటీవల మరణించిన ఎల్లూరు గ్రామానికి చెందిన డోకే లక్ష్మి, గోలేటి దుర్గాబాయి లకు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ఇన్సూరెన్స్ చెక్కులను వారి యొక్క నామినీలు డోకే నారాయణ, దుర్గం రాజన్న లకు రెండు లక్షల ప్రీమియం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ లో భాగంగా 436 రూపాయలు కట్టుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఎఫ్ఎల్ సిబ్బంది రాజబాబు, శేఖర్, మల్లేష్, ఫీల్డ్ ఆఫీసర్ అనంత్, క్యాషియర్ అంజన్న పాల్గొన్నారు.

## ఇందారంలో సింగరేణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**జైపూర్ ఫిబ్రవరి 3 సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలం ఇందారం గ్రామంలో సింగరేణి పవర్ ప్లాంట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్, ఉపసర్పంచ్



ఎల్కటూరి శివ ప్రారంభించారు.గ్రామస్థుల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో ముందస్తు వైద్య పరీక్షలు, ఆరోగ్య సూచనలు అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.సాధారణ వ్యాధుల నుంచి దీర్ఘకాలిక సమస్యల వరకు గుర్తించి చికిత్స అందించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని వెల్లడించారు. గ్రామ స్థాయిలో ఇలాంటి వైద్య శిబిరాలు అవసరమని పేర్కొంటూ సింగరేణి సంస్థ సహకారాన్ని గ్రామ ప్రజలు ప్రశంసించారు భవిష్యత్తులను ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు ఎక్స్కో-ఆప్ ఎండి జైనొద్దీన్, చిప్పకుర్తి దుర్గయ్య, చిప్పకుర్తి వెంకన్న, మల్లేష్,రాజం, నల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. యువ నాయకుడు చిప్పకుర్తి సతీష్, సోషల్ మీడియా ప్రతినిధి ఆసంపెల్లి శివతో పాటు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు.

### సూక్ష్మ పరిశీలకులు విధులపై

# పూర్తి అవగాహనతో పనిచేయాలి

### -లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీఈవో భోజన్న.

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్.**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నందున తమ విధులపై స్పష్టమైన అవగాహనతో, నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారు మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన నియమాలు, పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షణ విధానం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, పోలింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సూక్ష్మ పరిశీలకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి ప్రక్రియను నిశితంగా గమనిస్తూ, ఏవైనా అసాధారణ పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లు క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ఎన్నికల స్వచ్ఛతను కాపాడటంలో తమ వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే... అభివృద్ధికి కృషి చేస్తా

### - మూడవ డివిజన్

### బిజెపి అభ్యర్థి బరుపాటి సుమలత మారుతి

**నస్పూర్, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణం మూడవ వార్డు అభ్యర్థి, భారతీయ జనతా పార్టీ కార్పోరేటర్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న, బరుపాటి సుమలత మారుతి మంగళవారం, కృష్ణ కాలనీ ప్రచారంలో అవకాశమిస్తే, అభివృద్ధికి కృషి చేస్తానని, అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుడు, కృష్ణ కాలనీలో, ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నానని, సమస్యలు పరిష్కరించి, డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికలలో కమలం పువ్వుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ కన్వీనర్ రాగిడి రవి, కట్కూరు సతీష్ కుమార్, కోరెపు మహేందర్, రాకేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.